www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 21 నవంబర్ 2023



పాఠశాలలో మౌలిక సదుపాయాలపై దృష్టి

ప్రజాశక్తి - పి.గన్నవరం

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి ఎంఎల్‌ఎ కొండేటి చిట్టి బాబు అన్నారు. సోమవారం జగనన్న గోరుముద్దలో భాగంగా మంజూరు చేసిన వంట సామాగ్రిని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముంగండ సర్పంచ్ పితాని చంద్రకళ, నాగుల్లంక సర్పంచ్ యల్లమెల్లి కృష్ణవేణి, పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ బీమాల సూరిబాబు, ఎంఇఒ వాన హేలిన, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.



వంట సామాగ్రి పంపిణీ చేస్తున్న ఎంఎల్‌ఎ కొండేటి

అల్పపీడనంతో అలజడి

- ఖరీఫ్ మాసూళ్లపై ప్రభావం
- అన్నదాతల గుండెల్లో గుబులు
- వర్షం పడితే నష్టం తీవ్రతరం

ప్రజాశక్తి - రాజోలు

అల్పపీడనంతో అన్నదాతల్లో అలజడి నెలకొంది. కమ్ముకుంటున్న మబ్బులు వారిని కలవరపెడుతున్నాయి. ఇప్పటికే అక్కడక్కడ చిరుజల్లులు కురుస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో ఆది నుంచి అన్నదాతకు అష్టకష్టాలు తప్పడం లేదు. సీజన్ ప్రారంభంలో భారీ వర్షాలు, వరదలకు నారుమళ్లు రెండుసార్లు ముంపు బారిన పడగా, తర్వాత వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యాయి. నాలుగు నెలలుగా వర్షాలులేక వరిచేలు అంతంత మాత్రంగా ఉంటే.. ప్రస్తుతం బంగాళాఖాతంలో అల్పపీడనం రైతులను కంటిపై కునుకు లేకుండా చేస్తుంది.



కోతకు వచ్చిన వరిచేను

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1.53 లక్షల ఎకరాల్లో వరి సాగు చేపట్టారు. రామచంద్రపురం డివిజన్‌లోని రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల్లో వరికోతలు ప్రారంభమయ్యాయి. అమలాపురం డివిజన్‌లో అక్కడక్కడ స్వల్పంగా వరి కోతలు పూర్తి చేసి మాసూళ్లు చేపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 12 వేల ఎకరాల్లో మాత్రమే మాసూళ్లు పూర్తికాగా.. కొన్ని చోట్ల పంట పనలపై ఉంది. పంటచేతికొచ్చే దశలో వాతావరణం మేఘావతం కావడంతో రైతులు హడావుడిగా కట్టేతకట్టి గట్టు మీదకు తెస్తున్నారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా రైతులు కోతలు నిలుపుదల చేశారు. ఖరీఫ్ సీజన్‌లో ఎక్కువగా రైతులు ముంపును తట్టుకునే స్వర్ణ రకం (ఎంటీయూ 7029)ను సాగు చేయడం ఆనవాయితీ. సుమారు 50 శాతానికి పైగా స్వర్ణ రకం వరి వంగడాన్ని వేశారు. కోతకు వచ్చిన వరిచేలు ప్రస్తుతం వీస్తున్న గాలులకు పూర్తిగా నేలమట్టమవుతున్నాయి. బలమైన గాలుల కారణంగా నేలవాలిన వరిచేలు కోతలు కోయడానికి, కట్టేతకు ఎకరాకు మరో ఐదుగురు కూలీలు అదనంగా కావాల్సి రావడంతో.. మాసూళ్లకు తమపై మరింత భారం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో వారు ఆందోళన చెందుతున్నారు.

ఏటా ఇదే పరిస్థితి ..!

గత ఖరీఫ్ సీజన్‌లోనూ రైతులకు ఇటువంటి పరిస్థితే ఎదురైంది. అల్పపీడనం ప్రభావంతో వరి చేలు నేలకొరిగి ముంపు బారిన పడడంతో ధాన్యం మొలకలు వచ్చి అమ్ముకోవడానికి రైతులు అష్టకష్టాలు పడ్డారు. రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా వర్షానికి తడిసిన ధాన్యం కొనడానికి సవాలక్ష కొర్రీలు పెట్టడంతో రైతన్నలు దళారులకు అయినకాడికి అమ్ముకోవాల్సిన పరిస్థితి తలెత్తింది. ప్రస్తుతం చేతికొచ్చిన పంట అల్పపీడన ప్రభావంతో ఏమవుతుందోనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

వర్షం పడితే తీవ్ర నష్టం



ఈ ఏడాది వర్షాలు లేక నానా ఇబ్బందులు పడ్డాం. వర్షాభావ పరిస్థితుల్లో ఒకటికి రెండు సార్లు ఎరువులు, పురుగు మందులు వినియోగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఐదు ఎకరాల్లో వరి సాగు చేస్తున్నా. ప్రస్తుతం పంట చేతికొచ్చిన సమయంలో అల్పపీడన ప్రభావంతో వాతావరణం మారింది. వర్షం కురిస్తే పంట ఒబ్బిడి చేసుకోవడానికి నానాపాట్లు పడాలి. వర్షం తీవ్రంగా పూర్తిగా నష్టపోతాం.

- బుంగ సత్యనారాయణ, కౌలు రైతు, రాజోలు



మాట్లాడుతున్న వీర్రాజు

రైతులందరికీ రుణాలు

డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు

ప్రజాశక్తి - కాట్రేనికోన

రైతు నేస్తం పథకం ద్వారా ప్రతి రైతుకూ పంట రుణాలను అందించేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ ఆకుల వీర్రాజు పేర్కొన్నారు. కాట్రేనికోన మండల పరిధిలోని కందికుప్ప సొసైటీ వద్ద ఆయన అధ్యక్షతన 70వ అఖిలభారత సహకార వారోత్సవాల ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చైర్మన్ వీర్రాజు మాట్లాడారు. రైతు నేస్తం పథకం ద్వారా ఎకరా భూమి ఉన్న రైతుకు రూ.8లక్షలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ రుణాన్ని పదేళ్లలో పది సమాన వాయిదాల్లో చెల్లించొచ్చున్నారు. ఒక రైతుకు గరిష్ఠంగా రూ.36 లక్షల వరకూ రుణం ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీనిపై వడ్డీ 12 శాతం మాత్రమే నన్నారు. రైతులంతా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 76 ఏళ్ల నిండిన సీనియర్ సిటిజన్లకు డిపాజిట్లపై 0.77 శాతం అదనపు వడ్డీ ఇస్తున్నామన్నట్లు ఆయన తెలిపారు. తమ బ్యాంక్ పరిధిలో బంగారు రుణాల టర్నోవర్ రూ.500 కోట్లు దాటిందన్నారు. బంగారంపై రూ.25 కోట్ల రుణాలు అందించిన బ్రాంచికు గోల్డ్ లోన్ ప్రత్యేక సెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముమ్మిడివరం ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ మాట్లాడుతూ రైతులకు పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి ఆర్థికాభివృద్ధికి వైసిపి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో తూర్పు డెల్టా చైర్మన్ యేడిద చక్రపాణిరావు, డిసిసిబి జిఎం పి.ప్రవీణ్‌కుమార్, డిసిసిబి డైరెక్టర్ బందారు రాజా, సహకార వారోత్సవాల ఇన్‌ఛార్జ్ అడిమూలం వెంకటేశ్వర రావు, జిల్లా కో ఆపరేటివ్ ఆడిట్ ఆఫీసర్ ఎస్.మురళీకృష్ణ, జడ్‌పిటిసి సభ్యులు నేల కిషోర్‌కుమార్, వైసిపి అధ్యక్షుడు నల్లా నరసింహమూర్తి, ఆర్‌బికె చైర్మన్ నాతి సత్యనారయణ, సర్పంచ్‌లు గంటి వెంకట సుధాకర్, మల్లాడి వీరబాబ్జి, చలగల వెంకటలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియలను పూర్తి చేయాలి

ప్రజాశక్తి - అమలాపురం

రానున్న పార్లమెంట్, అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అన్ని ప్రక్రియలు ఎన్నికల కమిషన్ సూచించిన విధంగా సకాలంలో చేపట్టాలని జెసి ఎస్.నుపూర్‌అజయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం వెలగపూడి సచివాలయ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి అదనపు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎం.వెంకటరాజేష్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఫోటో ఓటర్ గుర్తింపు కార్డులు, ప్రింటింగ్, ఓటింగ్ కంపార్ట్‌మెంట్స్ అందుబాటు, ఇతర మెటీరియల్, సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీసు అధికారులు నియామకం తదితర అంశాలపై కలెక్టర్లు, జెసిలతో సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. సెక్టార్ అధికారులు సెక్టార్ పోలీస్ అధికారులను నియమించి సంబంధిత శిక్షణలు పూర్తి చేయాలని సూచించారు. వనరబులిటీ మ్యాపింగ్‌లో ఓటర్లతో పాటు అన్ని అంశాలు నింపి సమర్పించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌కు సంబంధించి గతంలో ఎఫ్ఐఆర్ నమోదు, 90శాతం పోలింగ్, అతి తక్కువ పోలింగ్ అంశాలను నింపాలన్నారు. నోడల్ అధికారులు నియమించి, రిమోట్ ప్రాంతాలు రవాణా ప్రణాళికలను రూపొందించాలన్నారు. జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనీలు, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనీలకు అధికారులను ఎంపిక చేయాలన్నారు. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఫొటో ఓటర్ గుర్తింపు కార్డులు పోలింగ్ కేంద్రాల వారీగా ముద్రణకు పంపి కార్డులు సకాలంలో పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సెక్షన్ అధికారి రమణకుమారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక చికిత్సపై పిఎంపిలకు శిక్షణ

ప్రజాశక్తి - అయినవిల్లి

మండలంలోని పిఎంపి వైద్యులకు డాక్టర్ రావిబాల ఆధ్వర్యంలో ప్రాథమిక చికిత్సపై ఆమెరిగా నుంచివచ్చిన వైద్యబృందం సోమవారం శిక్షణ ఇచ్చింది. నేదునూరుకు చెదిన రావి బాల వివిధ దేశాల్లో ఉన్నత విద్యనభ్యసించి అమెరికాలోని న్యూయార్క్‌లో వైద్యునిగి పేరుగాంచారు. నేదునూరులో రావి ఫౌండేషన్ ద్వారా ఉత్తమ వైద్యం, ఉన్నత విద్య ఉచితంగా అందిస్తున్నారు. నైపుణ్యం కలిగిన యువతకు ఆయా రంగాలలో స్థిరపడేలా ప్రోత్స హిస్తున్నారు. రావి ఫౌండేషన్ వైద్య విభాగం ఇన్‌ఛార్జి జంగా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అమెరికాకు చెందిన ఐదుగురు వైద్యుల బృందతో గుండెపోటు, పాము కాటు వంటి అత్యవసర సమయంలో అందించాల్సిన ప్రాథమిక చికిత్సపై శిక్షణ ఇచ్చారు. రావి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రావి బాల, డాక్టర్ హిమ రావి, డాక్టర్ దిలీప్ రావి, డాక్టర్ దీప రావి, డాక్టర్ టెడ్ సాహా, డాక్టర్ రేను రావి ఈ శిక్షణ ఇచ్చారు.



శిక్షణ ఇస్తున్న వైద్యులు

అర్జీలకు పరిష్కారాలు చూపాలి : కలెక్టర్

ప్రజాశక్తి - అమలాపురం

అర్జీలకు పూర్తిస్థాయిలో పరిష్కారం చూపాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో గోదావరి భవన్ నందు జిల్లా స్థాయి జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల వినతులను సంతృప్తి స్థాయిలో పరిష్కారమే లక్ష్యంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 218 వినతులను స్వీకరించామన్నారు. నిర్ణీత గడువులోగా నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించే ఉద్దేశంతో జిల్లా స్థాయిలోనే కాకుండా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వారానికి రెండు రోజులు మండల స్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. గడువు దాటిన అర్జీలు లేకుండా చూడాలన్నారు. సమస్యల పరిష్కారంపై ఆయా శాఖలు దృష్టి పెట్టాలన్నారు. వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి సచివాలయం, ఆర్‌బికె సిద్ధం

ఆలమూరు : నూతనంగా నిర్మించిన సచివాలయం, ఆర్‌బికె భవనాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, పంచాయతీరాజ్ ఎఇ డి.వీరభద్రరావు తెలిపారు. చొప్పెల్లలో నిర్మించిన సచివాలయం, ఆర్‌బికె భవనాలను వారు సోమవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ వీటిని ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. వారి వెంట మాజీ ఎంపిపి తోరాటి రాంబాబు, వైసిపి నేతలు డి.బాపనయ్య, జాంపోలు మాణిక్యం, వాసన రాజు, ఉప సర్పంచ్ తోరాటి దుర్గారావు, కార్యదర్శి ఎం.శ్యాంసుందర్ పాల్గొన్నారు.

క్రీడాకారిణికి గుడ్ సీడ్ ఆర్థిక సాయం

అమలాపురం: డిసెంబర్ 10 నుంచి 18 వరకు మలేషియాలో జరగనున్న ఏషియన్ ఓపెన్ అండ్ మాస్టర్ క్లాసిక్ సబ్ జూనియర్ ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొనే అమలాపురానికి చెందిన బిటెక్ విద్యార్థిని పిల్లి వందనకు గుడ్‌సీడ్ ఫౌండేషన్ రూ.25వేల ఆర్థిక సాయం అందించింది. సోమవారం అమలాపురంలోని గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో వైసిపి సీనియర్ యువజన నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు సునీత దంపతులు వందనకు రూ.25 వేల చెక్కును అందించారు. ఛాంపియన్ షిప్‌లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త పచ్చిమాల బాబ్జి, ఫౌండేషన్ సభ్యులు గంటా లక్ష్మీప్రసాద్, నేరేడుమిల్లి శ్రీను, కుంచే అర్జున్, పి.రాజేష్, డి.రాంబాబు, పి.భీమేష్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కుఅందిస్తున్న రమణారావు దంపతులు

ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌పై అవగాహన

అమలాపురం : అమలాపురం పట్టణంలో 3వ సచివాలయంలో అమలాపురం పట్టణ సిఐ టి.క్రాంతికుమార్ సోమవారం లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్ (ఎల్‌హెచ్‌ఎంఎస్) యాప్ ఉపయోగం, వాడే విధానంపై ప్రజలకు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఈ యాప్‌ను ఉపయోగించి పోలీసుల సహకారంతో చోరీలను కట్టడి చేయొచ్చన్నారు. ఇంటి వది వెళ్లేవారు యాప్ ద్వారా రిక్వెస్ట్ పెట్టుకుంటే, ఆ ఇంటి వద్ద సిసి కెమెరాను అమర్చి మోనటరింగ్ చేస్తామన్నారు. సైబర్ నేరాలపనై అప్రమత్తంగా ఉండాలన్నారు. యాప్‌పై ప్రజలకు అవగాహన కల్పించి మొబైల్‌లో ఇన్‌స్టాల్ చేసుకునేలా చూడాలని సూచించారు. .

ఐ.పోలవరం ఎంపిడిఒగా చైతన్య

ఐ.పోలవరం : ఐ.పోలవరం ఎంపిడిఒగా టి.చైతన్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ జిల్లా సామర్లకోటకు చెందిన ఆయన 2023లో గ్రూపు-1 ద్వారా తొలిపోస్టింగ్‌గా ఎంపిడిఒగా వచ్చారు. కార్యాలయం సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజలందరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తానన్నారు. ఆయన శనివారమే ఎంఎల్‌ఎ పొన్నాడ వెంకటసతీష్ కుమార్, ఎంపిపి మోర్త రాణిమిరియంజ్యోతి, జడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజులను మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో ఎంపిడిఒగా పనిచేసిన డి.రాంబాబు డ్వామా ఎపిడిగా ఉద్యోగోన్నతి పొందారు.

హామీలను అమలు చేయాలి

జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీల రిలే దీక్షలు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఎన్నికల సమయంలో జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకు, సమస్యల పరిష్కారానికి అంగన్‌వాడీలు జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల రిలే నిరాహార దీక్షలను సోమవారం నిర్వహించారు. **అమలాపురం** కలెక్టరేట్ వద్ద నిర్వహించిన దీక్షలను పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి ఐవి మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలపై పలుమార్లు శాసన మండలిలో ప్రభుత్వాన్ని నిలదీశామన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం చాలా మొండిగా వ్యవహరిస్తుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి మాట్లాడుతూ తెలంగాణ కంటే అదనంగా వేతనాలు పెంచుతానని, సమస్యలు పరిష్కరిస్తానని పాదయాత్ర సమయంలో జగన్ హామీ ఇచ్చారన్నారు. ఈ హామీలు అమలు చేయాలని కోరుతుంటే పోలీసులతోఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతున్నారన్నారు. హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ఫేస్ యాప్ కారణంగా గర్భిణులు, అంగన్‌వాడీలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణం ఈ యాప్‌ను రద్దు చేయాలన్నారు. మినీ వర్కర్లని మెయిన్ వర్కర్లను గుర్తించాలన్నారు. నాణ్యమైన సెల్ ఫోన్ ఇవ్వాలని అర్హులకు ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కె.విజయ, కె.కృష్ణవేణి, పి.అమూల్య, మణి మాల, రుక్మిణి, దైవకృప తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** బస్టాండ్ సెంటర్‌లో అంగన్‌వాడీలు చేపట్టిన దీక్షకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు హాజరై మద్దతు తెలిపారు. **కపిలేశ్వరపురం** ఐసిడిఎస్ కార్యాలయం ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.బేబి, సిహెచ్.రాణి, డి.ఆదిలక్ష్మి, పి.కుమారి ఆధ్వర్యంలో రిలే దీక్ష చేపట్టారు. సిడిపిఒ గజలక్ష్మికి వినతిపత్రం అందించారు. **రామచంద్రపురంలో** నిర్వహించిన దీక్షలను ఉద్దేశించి సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం, ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి దుర్గమ్మ మాట్లాడారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని, ప్రమోషన్లలో రాజకీయం జోక్యాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. **రాజోలు** ఐసిడిఎస్ కార్యాలయం వద్ద రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాల అంగన్‌వాడీలు రిలే దీక్ష చేపట్టారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కెజి.రత్న కుమారి, కె.సుజాత మాట్లాడారు. సిఐటియు నాయకులు సిహెచ్.సూర్యప్రకాష్, పీతల రామచంద్రరావు, జనసేన నాయకులు బొంతు రాజేశ్వరరావు, మంగెన హైమావతి, టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. **ముమ్మిడివరం** ఐసిడిఎస్ కార్యాలయం వద్ద దీక్షలను వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి, సీనియర్ నాయకులు సకిలే సూర్యనారాయణ, సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్ ప్రారంభించారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి, యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. డిసెంబర్ ఒకటో తారీకులోపు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే సమ్మెకు వెళ్తామని హెచ్చరించంఆరు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వి.మోహన్‌రావు సంఘీభావం తెలిపారు.



కపిలేశ్వరపురంలో...



రామచంద్రపురంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు బలరామ్



కలెక్టరేట్ వద్ద దీక్షలకు మద్దతు తెలుపుతున్న ఎంఎల్‌సి ఐవి

రైతులకు లీజు పట్టాల పంపిణీ


ప్రజాశక్తి - మామిడికుదురు

బి.దొడ్డవరంలో సొసైటీ రైతులకు లీజు పట్టాల పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు వీటిని అందించారు. ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ అధికారం చేపట్టినతర్వాత రైతుల లీజు భూములకు పట్టాలు ఇచ్చారన్నారు. వాటిని ఐదేళ్లకోసారి రెన్యువల్ చేయించుకునే అవకాశం కల్పించారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతుకలు ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిహెచ్.రామశివసుబ్రహ్మణ్యం, ఎంపిటిసి వి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బాబు బెయిల్‌పై హర్షం

ప్రజాశక్తి - యంత్రాంగం

స్కిల్‌స్కాం కేసులో టిడిపి అధినేత చంద్రబాబుకు బెయిల్ మంజూరు కావడంపై టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. **ఆలమూరు** మండలం కొత్తూరు సెంటర్లో బాణసంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. మాజీ ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, టిడిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు. **అంబాజీపేట** సెంటర్‌లో టిడిపి, జనసేన నాయకులు బాణ సంచాకాల్చారు. చంద్రబాబుకి హైకోర్టు బెల్ మంజూరు చేయడం హర్షణీమని సీనియర్ టిడిపి నాయకులు వక్కలంక బుల్లియ్య పేర్కొన్నారు. డి.శ్రీనురాజు, జి.ఫణి, డివివి.సత్యనారాయణ, ఎస్.వెంకటేశ్వరరావు, బి.పెదబాబు, ఎ.బలరామూర్తి, జనసేన నాయకులు పాల్గొన్నారు. **అయినవిల్లిలో** టిడిపి, జనసేన పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.




యాంటీ బయోటిక్స్‌తో అనేక నష్టాలు

ప్రజాశక్తి-రాజోలు

ఆక్వా కల్చర్లో యాంటీబయోటిక్స్ వినియోగంతో అనేక నష్టాలు చోటు చేసుకుంటున్నాయని, వాటి నిరోధానికి ప్రభుత్వం యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) కార్యక్రమాన్ని రూపొందించిందని నాక్సా సిఇఒ డాక్టర్ టిజి.మనోజ్ కుమార్ తెలిపారు. ఎఎంఆర్ వీక్‌లో భాగంగా సోమవారం సఖినేటిపల్లి కమ్యూనిటీ భవనంలో ఎంపెడా నాక్సా ఆధ్వర్యంలో ఏర్పాటైన కార్యక్రమాన్ని సర్పంచ్ గొల్లమందల చిట్టిబాబు ప్రారంభించారు. దీనికి మనోజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యాంటీబయోటిక్స్ వినియోగంతో జరుగుతున్న అనర్థాలను వివరించారు. సిఐఎస్ఇ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ మురళీధర్ ఆక్వా కల్చర్ యాంటీబయోటిక్స్ వాడకుండా చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వీర మల్లిబాబు, నాక్సా ఆర్‌సిఇ ఎన్‌పి.చంద్రశేఖర్, ఎస్‌సిఇ ఎస్.బాలాజీ, ఎఫ్‌ఎంఎం విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



సార్ తప్పేం లేదయ్యా.. పనులకు గ్రహణం.. పాలనకు శకునం.. అర్థికానికి దోషం .. మరేం చేస్తాం..!!

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

గ్రంథాలయ వారోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ముగింపు సభలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. **అమలాపురం** ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్యనాగేంద్రమణి పాల్గొని మాట్లాడారు. గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా సామూహిక పుస్తక పఠనం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమోహన్, ప్రసాద్ గున్నేపల్లి భీమశంకరం,ఆకుల భవాని, పాఠకులు పాల్గొన్నారు. గంథాలయ ఇన్చార్జ్ పోలిశెట్టి సత్యనారాయణమూర్తి వందన సమర్పణ చేశారు. **కపిలేశ్వరపురం** శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి సర్పంచ్ సాక శ్రీనివాస్, జడ్‌పి హైస్కూల్ హెచ్‌ఎం వంగా శ్రీనివాస్ హాజరయ్యారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఉప సర్పంచ్ బొక్కా రాంబాబు, మాజీ సర్పంచ్ మేక ప్రసాద్, పాస్టర్ కె యేసురత్నం, లైబ్రేరియన్ దానేటి శివకుమారి పాల్గొన్నారు. అల్లవరం మండలం గోడి శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ పి.సత్యనారాయణ ఆధ్వర్యంలో ముగింపు సభ నిర్వహించారు. సర్పంచ్ తోట శ్రీదేవి హాజరై మాట్లాడారు. ఎంపిటిసి కాండ్రేగుల వాణి అచ్యుతం, హెచ్‌ఎం పాల్గొన్నారు. **రామచంద్రపురం** శాఖ గ్రంథాలయంలో ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. లైబ్రేరియన్ దళాల వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ గాధంశెట్టి శ్రీదేవి పాల్గొన్నారు. కౌన్సిలర్ తోట అమ్మాజీ, జడ్‌పిపి గరల్స్ హైస్కూల్ హెచ్‌ఎం ఎం.అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురంలో** నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఒ నాతి బుజ్జి పాల్గొన్నారు. సర్పంచ్ గడ్డం సుధాతో కలిసి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ వరప్రసాద్‌రావు, యుటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు. **మామిడికుదురు** గ్రంథాలయంలో లైబ్రేరియన్ కె.సూర్యానారాయణ ఆధ్వర్యంలో ముగింపు సభ జరిగింది. హెచ్‌ఎం సిహెచ్.నిరంజిని పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందించారు. **మండపేట** శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్‌విఎస్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రేలంగి నాగకుమార్, ఎంఇఒ సోమిరెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ పూర్ణమ్మ, ఉపాధ్యాయులు సిహెచ్ సత్యనారాయణ మూర్తి, ఎల్ శ్రీనివాసరావు, సిహెచ్‌ఎల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** మండలం ఉప్పలగుప్తం, భీమనపల్లి శాఖా గ్రంథాలయాల్లో వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని గ్రంథాలయ అధికారులు సలాది నాగేశ్వరావు, నిమ్మకాయల శేషకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జడ్‌పిటిసి సభ్యులు సంపదరావు, సర్పంచ్ సవ్వాక్కు మండల అధ్యక్షులు కడిమి చిన్నవరాజు, ఎంపిటిసి సభ్యులు దేశంశెట్టి నాగరత్నకుమారి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పీకెట్ల కిషోర్,ఎంఇఒ సత్తి సత్యకృష్ణ పాల్గొని బహుమతులు అందించారు. **కాట్రేనికోన** మండల పరిధిలోని కందికుప్ప గ్రంథాలయంలో వారోత్సవాలు ముగింపులో ముఖ్యఅతిథిగా జడ్‌పిటిసి సభ్యులు నేల కిషోర్‌కుమార్ పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్లగల వెంకటలక్ష్మి అప్పారావు, ఎంపిటిసి సభ్యులు గిద్దడి గుణవేణుకుమార్, గ్రామ కన్వీనర్ యేడిద లక్ష్మణరావు, గ్రంథాలయ అధికారి వి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



మండపేటలో విజేతలతో ముఖ్యఅతిథులు

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

బైకులు ఢీకొని రెండుచోట్ల ఇద్దరు మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు, జగ్గంపేట రూరల్

మండలంలోని జార్జిపేట పంచాయతీ ఎంఎల్‌కె.నగర్ వద్ద మెయిన్ రోడ్డుపై ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కొప్పాడి దుర్గ ప్రసాద్ (34) అనే వ్యక్తి దుర్మరణం చెందినట్లు కోరంగి ఎస్ఐ రవికుమార్ తెలిపారు. యానాం కురసంపేటకు చెందిన దుర్గాప్రసాద్ బైకు వెళుతుండగా ఎదురుగా మరొక బైకు ఢీకొంది. ఈ ప్రమాదంలో దుర్గాప్రసాద్‌కు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

జగ్గంపేట-కొత్తూరు మార్గం మధ్యలో సోమవారం ఎదురెదురు బైకులు ఢీ కొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా ఇద్దరికీ గాయాలు అయ్యాయి. స్థానిక పోలీసులు తెలిపిన ప్రకారం జగ్గంపేట మండలం గుర్రప్పాలెం గ్రామానికి చెందిన ఏలేటి సంతోష్ కుమార్ (25) తన బైక్‌పై జగ్గంపేట వస్తుండగా మరొక వ్యక్తి జగ్గంపేట నుంచి కొత్తూరు వెళుతుండగా ఎదురెదురుగా బైకులు ఢీకొన్నాయి. సంతోష్ కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా అతడి బైకుపై ఉన్న పావనికి గాయాలయ్యాయి.

భవన నిర్మాణ కార్మికుని ఆత్మహత్య

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెంలోని ఒక ప్రైవేటు కళాశాలలో భవన నిర్మాణ కార్మికుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నార్త్ ఢిల్లీకి చెందిన మహమ్మద్ సిద్ధిక్ క్యాంపస్‌లో పనిచేసే కూలీలందరికి ఉండే బాత్రూం సీలింగ్‌కు తాడుతో ఉరేసుకొని ఉన్నట్లు వచ్చిన సమాచారంతో వెళ్లి చూసేసరికి మృతదేహం అప్పటికే పాడైనట్లుగా గుర్తించారు. కుటుంబ కలహాల నేపథ్యంలో బలవన్మరణానికి పాల్పడినట్టు భావిస్తున్నారు. ఎస్ఐ వై.గణేష్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మరణం

ప్రజాశక్తి - పెరవలి

మండలం నల్లకులవారిపాలెం జాతీయ రహదారిలో నక్కల కాలువ వద్ద సోమవారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందింది. తణుకు వైపు నుంచి రావులపాలెం వైపు నడిచి వెళుతున్న యాచకురాలు (55)ని తణుకు నుంచి రావులపాలెం వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం వెనుక వైపు నుంచి ఢీకొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం.సూర్య భగవాన్ తెలిపారు.

సారా, మద్యంతో నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండల పరిధిలో నాటుసారా, అక్రమ మద్యం విక్రయాలు నిర్వహిస్తున్న నలుగురిని ఎక్సైజ్ స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం అరెస్టు చేశారు. కాకినాడ స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో డిటిఎఫ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో తెల్లవారు జాము నుంచి విస్తృత దాడులు నిర్వహించారు. అనంతరం ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ సామర్లకోట మండలం మాధవపట్నం, కుమ్మరవీది, వికె.రాయపురానికి చెందిన పలువురు అరెస్టు చేసినట్టు చెప్పారు. ఈ దాడుల్లో హెచ్‌సి ఇ.ప్రసాద్, సిబ్బంది గంగాధర్, నవీన్, రమణ, వినయ్, నీలిమ పాల్గొన్నారు.

బెల్లపు ఊట ధ్వంసం, వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎస్ఇబి సిఐ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని మర్లావ, తూర్పుపాకలులో నిర్వహించిన దాడుల్లో 300 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎస్ఇబి ఇన్స్పెక్టర్ కెవి.స్వామి తెలిపారు. జగ్గంపేట మండలం మల్లిసాలకు చెందిన నిందితుని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు.

116 మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురం పట్టణ సిఐ టి.క్రాంతి కుమార్‌కి వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ కె. మనోహర్ జోషి తన సిబ్బందితో జరిపిన తనిఖీల్లో ఒక వ్యక్తి నుంచి 116 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి అంబికా ప్రసాద్ తెలిపారు. అమలాపురం పట్టణం, బైపాస్ రోడ్డు, వై.జంక్షన్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా బైకుపై అక్రమంగా మద్యం తరలిస్తున్న అల్లవరం మండలం దేవగుప్తం గ్రామానికి చెందిన చిట్టూరి రామకృష్ణను పట్టుకున్నామన్నారు. నిందితుని రిమాండ్‌కు తరలించామన్నారు

సాగుపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

కామనగరువు సచివాలయం-2లో సర్పంచ్ నక్కా అరుణకుమారి అధ్యక్షతన సోమవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఈ-పంట నమోదు చేసిన సాగు వివరాల పత్రాలను రైతులకు అందించారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలు మద్దతు ధర పెంపు వివరాలు తదితర విషయాలను సర్పంచ్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు మెండు గంగాభవాని, పంచాయతీ కార్యదర్శి సూరిబాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్ రమణి, తదితరులు పాల్గొన్నారు. కామనగరువు పంచాయతీ వైఎస్ఆర్ కాలనీ వద్ద సర్పంచ్ నక్కా అరుణకుమారి వంతెన పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు పందిరి శ్రీ హరి, ఎంపిటిసి సభ్యులు మెండు గంగాభవాని, వార్డు సభ్యులు గుత్తుల నాగేంద్ర, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి - అమలాపురం

ముమ్మిడివరం నగర పంచాయితీ 19వ వార్డు ఇందిరా నగర్ కాలనీలో సమస్యలను పరిష్కరించాలని దళిత మహిళలు కలెక్టరేట్ ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. కాలనీలో 25 దళిత కుటుంబాలు ఉన్నాయన్నారు. 22 ఏళ్లుగా కాలనీకి రోడ్డు లేదన్నారు. ఈ కాలనీకి చెందిన చిన్నారులు కిలోమీటర్ దూరంలో ఉన్న పాఠశాలకు వెళ్లాల్సి వస్తుందని దళిత బహుజన మహిళా శక్తి నాయకులు కొంకి రాజమణి అన్నారు. వర్షం వస్తే స్కూల్‌కి వెళ్లే పరిస్థితి లేదన్నారు. కాలనీలో తాగునీటి వసతి, డ్రైయినేజీ సదుపాయాలు లేవన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు కూడా లేవన్నారు. అత్యవసర వైద్యసేవలకు అంబులెన్స్ కూడా వచ్చే అవకాశం లేదన్నారు. అంబులెన్స్ లేక ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా ఉన్నాయన్నారు.

యానాం వార్తలు

కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - యానాం

స్థానిక డాక్టర్ ఎస్ఆర్‌కె. ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో సోమవారం జాతీయ వర్క్ షాప్‌ను ప్రారంభించారు. దీనిలో భాగంగా సోమవారం లిటరరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ వరుగు భాస్కర రెడ్డి అధ్యక్షతన కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్ఒ మునిస్వామి, కాకినాడ మహిళా ఎఎస్‌డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి.అనంతలక్ష్మి పాల్గొన్నారు. ఆర్‌యుఎస్ఎ సమన్వయకర్త డాక్టర్ జెవి సుధాకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

ధర్నాను విజయవంతం చేయాలి


ప్రజాశక్తి - యానాం

యానాం శివారు సావిత్రి నగర్‌లో అక్రమంగా మద్యం అమ్మడమే కాక ఇల్లు ఆస్తులు, బోట్లు తగలబెడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం స్థానిక ఆర్ఎఒకార్యాలయం ఎదుట ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ధర్నా నిర్వహించనున్నట్లు సావిత్రి నగర్ యువ నాయకులు మూదే హరిచంద్ర తెలిపారు. ఈ నెల 14వ తేదీన మంగళవారం అర్ధరాత్రి మత్స్యకారుడికి సంబంధించిన బోట్‌ను దగ్ధం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నాకి సంబంధించి అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. యానాం పరిసర ప్రాంత ప్రజలు సావిత్రి నగర్ గ్రామస్తులకు అండగా ఉండాలని,ధర్నాని విజయవంతం చేయాలని కోరారు.

రోడ్ల దుస్థితిపై టిడిపి, జనసేన నిరసన

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

టిటిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి సారథ్యంలో మండలంలోని రాజపూడి, మన్యంవారిపాలెం వరకు అధ్వానంగా ఉన్న రోడ్లను జగ్గంపేట మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో సోమవారం పరిశీలించారు. మన్యం వారి పాలెం నుంచి రాజపూడి వరకు పాదయాత్ర నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ గుంతలప్రదేశ్‌గా మారిపోయిందన్నారు. ఎస్‌విఎస్.అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, పొట్రు కృష్ణ, సర్వసిద్ధి లక్ష్మణరావు, సుంకవిల్లి సత్యనారాయణ, సూరంపాలెం బాలు, పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న తోట నరసింహం

'పని చేసే నాయకుడు జగనన్న'

ప్రజాశక్తి-గండేపల్లి

ముఖ్యమంత్రి వైఎస్.జగన్ పనిచేసే నాయకుడని, ఆయనతో పని చేయించుకునే సత్తా మనలో ఉండాలని మాజీ మంత్రి తోట నరసింహం అన్నారు. సింగరం పాలెంలో కోర్పు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నరసింహం మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి నేతత్వంలో తాను ఎంఎల్ఎగా ఉన్నప్పుడు రాష్ట్రంలోనే అత్యధికంగా గృహ నిర్మాణ పథకంలో వ్యక్తిగతంగా ఇళ్లు మంజూరు చేయించినట్టు చెప్పారు. దేశంలోనే ఉపాధి హామీ పనులు అత్యధికంగా చేయించి అవార్డు కూడా తీసుకున్నట్టు చెప్పారు. పుష్కర ఎత్తిపోతల పథకంపై అదనపు లిఫ్టులు మంజూరు చేయించానన్నారు. ఈ కార్యక్రమంలో తోట రామ్‌జీ, రామకుర్తి మూర్తి, అత్తులూరి సాయిబాబు, గఫూర్, గుల్లా ఏడుకొండలు, తోట అయ్యన్న, తులా రాము తదితరులు పాల్గొన్నారు.



ఎంపికైన విద్యార్థులతో స్కూల్ యాజమాన్యం

నాసా పరీక్షకు శ్రీ చైతన్య విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు శ్రీచైతన్య స్కూల్‌కు చెందిన 50 మంది విద్యార్థులు నాసా కాంటెస్టుకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ ఎన్.శశి తెలిపారు. పరీక్షల్లో ర్యాంకులు సాధించడంతో పాటు, సృజనాత్మకత, విజ్ఞానంతో ముడిపడి ఉన్న నాసా వంటి ప్రతిష్టాత్మకమైన పోటీల్లో శ్రీచైతన్య అగ్రగామిగా ఉంటుందని శశి తెలిపారు. నాసా కాంటెస్ట్ విజేతలను సోమవారం అభినందించారు. ముఖ్యఅతిథిగా రాజోలు డిగ్రీ కాలేజీ సీనియర్ అధ్యాపకులు వివిఎస్‌వి.కృష్ణమూర్తి హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడానికి శ్రీచైతన్య యాజమాన్యం ఇస్తున్న తోడ్పాటు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం పార్థసారథి, రీజనల్ ఇన్‌ఛార్జి రాజ్‌కుమార్, డీన్ రమేష్, ఇన్‌ఛార్జి శ్రీనివాస్, నాసా ఇన్‌ఛార్జి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికత పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి

ప్రజాశక్తి - మండపేట

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు నాసా స్పేస్ రీసెర్చ్ సెంటర్‌కు ప్రాజెక్ట్ తయారుచేసి పంపించనున్న నేపథ్యంలో జడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్ఎం వీరన్న విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ చేశారు. సామాజిక అవసరాలకి అనుగుణంగా విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ కిరణ్ పాండే, వైస్ ప్రిన్సిపల్ రాము, డీన్ అరుణ్‌కుమార్, సి ఇన్‌ఛార్జి సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రణాళికపై సమీక్ష

ప్రజాశక్తి - ఆత్రేయపురం

నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి మండలంలోని ప్రతి పాఠశాల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, బడ్జెట్ సిద్ధం చేయాలని హెచ్ఎంలకు ఎంపిడిఒ నాతి బుజ్జి సూచించారు. సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో హెచ్ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ వరప్రసాద్, పి.సాహెబ్, హెచ్ఎంలు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర'పై సమీక్ష

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంపై మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, స్పోర్ట్స్ వాలంటీర్లతో ఎంపిడిఒ నాతి బుజ్జి, ఇఒపిఆర్‌డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ మాట్లాడారు. సచివాలయ పరిధిలో ఆడుదాం - ఆంధ్ర ప్రోగ్రామ్ కు సంబంధించిన ఆన్ లైన్ రిజిస్ట్రేషన్లు, టోర్నీ ప్రారంభం తదితరఅంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి టివి.సురేందర్‌రెడ్డి, ఎంఇఒ వరప్రసాద్‌రావు పాల్గొన్నారు.

15 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాశక్తి - మండపేట

మండలంలోని మారేడుబాకకు చెందిన 15 మంది లబ్ధిదారులకు స్థానిక వైసిపి కార్యాలయంలో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ అర్హులందరికీ ఇళ్ల స్థలాలిచ్చి ఇళ్లు నిర్మించి ఇస్తామని ఎంఎల్‌సి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి యువనేత తోట పృథ్వీరాజ్, సర్పంచ్ ఎం.గోవిందరాజు, ఎంపిటిసి సభ్యులు చొల్లంగి సత్యవేణి పాల్గొన్నారు.

క్రిస్టియన్ కమ్యూనిటీహాలు ప్రారంభం

ప్రజాశక్తి-కాకినాడ

క్రైస్తవులకు అన్ని విధాలా అండగా ఉంటామని ఎంపీ వంగా గీత, ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ పేర్కొన్నారు. రూ.48 లక్షల కార్పొరేషన్ సాధారణ నిధులతో రెవెన్యూ కాలనీలో నిర్మించిన క్రిష్టియన్ కమ్యూనిటీ హాలును సోమవారం వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రైస్తవులకు అన్నింటా సమాన ప్రాతినిధ్యం కల్పిస్తూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా క్రైస్తవులకు సంబంధించి పాస్టర్లకు గౌరవవేతనం, చర్చిల అభివద్ధికి నిధుల మంజూరుతోపాటు అనేక అంశాల్లో ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, సుంకర శివప్రసన్న ఎస్ఇ పి.సత్యకుమారి, ఇఇ మాధవి, జోసెఫ్ బెన్ని, శ్యామ్ బెన్ని, పలివెల ఐజక్, హెన్రీ, పరిమి ఐజక్, శీరం ఐజక్, మిస్సా విజయ్‌కుమార్, రిక్కి గూటం, పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర కాలనీలో కమ్యూనిటీ హాల్ ప్రారంభం

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ 12వ డివిజన్ స్వర్ణాంధ్రకాలనీలోని రూ.45 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాలును ఎంపీ వంగా గీత, ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీహాలును సందర్శించి అక్కడ ఉన్న సౌకర్యాలను పర్యవేక్షించారు. ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, కమిషనర్ సిహెచ్.నాగనరసింహారావు, సుంకర శివప్రసన్న, తదితర ప్రముఖులు హాజరయ్యారు. అనంతరం 13వ డివిజన్ రెవెన్యూ కాలనీలో రూ.75 లక్షల 15వ ఆర్థికసంఘ నిధులతో నిర్మించిన ఆధునిక వసతుల పార్కును ఎంపీ, ఎంఎల్ఎ ప్రారంభించారు.

ప్రత్యేక అవసరాల పిల్లలపై దృష్టి

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించి వారికి ప్రత్యేకంగా విద్యా బోధనకు ట్యాబులను మంజూరు చేయడం హర్షణీయమని హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పేర్కొన్నారు. స్థానిక భవిత కేంద్రంలో సోమవారం ప్రభుత్వం మంజూరు చేసిన 12 టాబ్‌లను విద్యార్థులకు ఆయన పంపిణీ చేశారు. ఎంఇఒలు వై.శివరామకృష్ణయ్య, పి.పుల్లేలు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో దొరబాబు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి సిఎం జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. దవులూరి సుబ్బారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, గోకిన సునేత్ర దేవి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

పకడ్బందీగా పిండ లింగ నిర్ధారణ చట్టం

ప్రజాశక్తి - పెద్దాపురం

డివిజన్ పరిధిలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆర్‌డిఒ జె.సీతారామారావు అన్నారు. సోమవారం స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం అమలు తీరుపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డివిజన్ పరిధిలో నిర్వహిస్తున్న స్కానింగ్ సెంటర్లపై నిఘా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఒ పి.సరిత, న్యాయవాదులు సత్య రవికుమార్, కందుల వెంకటాచలం, డాక్టర్ జ్యోతి మణిమాల, డాక్టర్ ఆనంద్, ఎఎన్ఎంలు ఐ.బేబీ, జి.సూర్యచంద్ర, ఎం.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక స్థలం పరిశీలన

ప్రజాశక్తి -కరప

గొర్రెపూడిలోని ఎస్‌సిల శ్మశాన వాటిక స్థలాన్ని తహశీల్దారు పి.శ్రీనివాసరావు పరిశీలించినట్టు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి శ్వరరావు తెలిపారు. గ్రామంలోని దళితులు శ్మశాన వాటిక స్థలం ఇప్పించాలని, గ్రామంలో కాలనీని ఆనుకుని ఉన్న డ్రైన్ ఆక్రమణలను తొలగించి తుల్యభాగ మెయిన్ డ్రైన్‌లోకికలపాలని కలెక్టర్ స్పందన కార్యక్రమంలో ఇచ్చిన దరఖాస్తులకు స్పందించి సోమవారం తహశీల్దారు శ్రీనివాసరావు, ఆర్ఐ పి.మాచరరావు, విఆర్ఒ, అధికారులు గ్రామానికి వచ్చారు. శ్మశాన స్థలాన్ని, డ్రైన్‌ను పరిశీలించారు. తహశీల్దారు మాట్లాడుతూ ఈ రెండు సమస్యలపై సమగ్రమైన నివేదిక తయారు చేసి కలెక్టర్‌కు పంపిస్తామన్నారు.

సాగుదారులకే పట్టాలివ్వాలని గుర్రంపాలెం వాసుల ధర్నా

ప్రజాశక్తి - పెద్దాపురం

జగ్గంపేట మండలం గుర్రంపాలెంలో సీలింగ్ భూమి సమస్యను పరిష్కరించి సాగుదారులకే పట్టాలివ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్‌డిఒ జె.సీతారామారావుకు వినతిపత్రం అందజేశారు. సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ గ్రామంలో దళిత, బలహీన వర్గాలకు చెందిన 20 కుటుంబాల వారు 6 ఎకరాల సీలింగ్ భూమిని చదును చేసి 20 ఏళ్లుగా సాగు చేస్తున్నారన్నారు. రాజకీయ ప్రముఖుల అండదండలతో కొందరు కబ్జాదారులు ఈ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దీనిపై విచారణ జరిపి సాగుదారులకే పట్టాలివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుంచే అంజిబాబు, వడ్లమూరి మంగాదేవి, డి.సురేష్, చార్లెస్, సత్తిబాబు, బ్రహ్మం, యేసురత్నం, లక్ష్మక్క తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మత్స్యకార దినోత్సవానికి సర్వం సిద్ధం

ప్రజాశక్తి - తాళ్లరేవు

నేడు కోరంగిలో జరగబోవు ప్రపంచ మత్స్యకార దినోత్సవానికి సర్వం సిద్ధమైంది. కోరంగి వంతెన దిగువన సుమారు 15 ఎకరాల సభా ప్రాంగణం సిద్ధం చేశారు. ఈ సందర్భంగా 24, 500 మంది మత్స్యకారులకు ఓఎన్జిసి నాలుగో విడత నష్టపరిహారాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నెల్లూరు సభ నుంచి నేరుగా బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయనున్నారు. ఓఎన్జిసి ద్వారా గౌతమి గోదావరి నది మీదుగా సముద్ర ముఖద్వారం వద్ద డ్రెడ్జింగ్, పైప్‌లైన్ వేయడం వల్ల ప్రభావితమైన మత్స్యకారులకు పరిహారం చెల్లింపులో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 8 మండలాల్లో ఐ.పోలవరం, అయినవిల్లి, కె.గంగవరం, కపిలేశ్వరపురం, కాట్రేనికోన, కొత్తపేట, ముమ్మిడివరం, కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలాల్లోని 69 గ్రామాల లబ్ధిదారులకు పరిహారం అందనుంది.

ప్రభుత్వ కార్యక్రమాల్లో వాలంటీర్లది కీలకపాత్ర

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం కావడానికి వాలంటీర్లు కీలక భూమిక పోషించాలని ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. కోరంగిలో వాలంటీర్లతో ఆయన మాట్లాడారు. మంగళవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా కోరంగిలో నిర్వహిస్తున్న సభలో కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.అనుపమ, ఇఒపిఆర్‌డి మల్లాడి భైరవమూర్తి, కోరంగి పంచాయతీ కార్యదర్శి రామరాజు పాల్గొన్నారు.

బాలికల పాఠశాల పరిశీలించిన ఎంఎల్‌సి ఐవి

ముమ్మిడివరం : పిడిఎఫ్ ఎంఎల్ఎ ఐ.వెంకటేశ్వరరావు ముమ్మిడివరం బాలికోన్నత పాఠశాలను సోమవారం పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులకు కొంత సేపు పాఠాలు బోధించారు. విద్యార్థులు నైతిక విలువలు తెలుసుకొని మెలగాలని సూచించారు. భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులతో కాసేపు ముచ్చటించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జెవివి జిల్లా ఉపాధ్యక్షుడు జె.సత్యనారాయణ, ఇన్‌ఛార్జి హెచ్ఎం రామలక్ష్మి తదితరులున్నారు.

చిన్నారి వైద్యానికి ఆర్థిక సాయం

మండపేట : చిన్నారి వైద్యానికి పద్మశాలి యువసేన ఆర్థిక సాయం అందించింది. అనపర్తి మండలం పెడపర్తికి చెందిన మోక్షిత అనారోగ్యంతో బాధపడుతోంది. తల్లిదండ్రుల ద్వారా విషయం తెలుసుకున్న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పద్మశాలి యువసేన సభ్యులు ఆర్థికంగా ఆదుకుని పెద్ద మనసును చాటుకున్నారు. పి.ఆనందరావు ఆధ్వర్యంలో పెడపర్తి వెళ్లి సేకరించిన మొత్తం రూ 72,500లను తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.శ్రీనివాసు, ఎం.రమేష్, ఎం.కాశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మెరుగైన సేవలు అందించాలి

మామిడికుదురు : వ్యవసాయ మార్కెట్ ద్వారా మెరుగైన సేవలు అందించాలని ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. నగరం ఎఎంసి కార్యాలయంలో చైర్మన్ నక్కా కృష్ణవేణి అధ్యక్షతన సోమవారం సర్వసభ్య సమావేశం జరిగింది. కార్యదర్శి జి.ప్రదీప్ మాట్లాడుతూ అక్టోబర్‌లో రూ.12.82లక్షలు ఆదాయం వచ్చిందన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ కొమ్ముల సత్యవేణి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

రజక ఆత్మ గౌరవ సభ పోస్టర్ ఆవిష్కరణ

అమలాపురం : నవంబర్ 26న విజయవాడలో రాష్ట్ర రజక సంఘం ఆధ్వర్యంలో జరిగే రజక ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని పట్టణ అధ్యక్షుడు ఏడుకొండలు పిలుపునిచ్చారు. అమలాపురం ఈదరపల్లి రజక సంఘం భవనంలో పట్టణ అధ్యక్షులు పేట ఏడుకొండలు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సభకు ప్రతి గ్రామం నుంచి రజకులు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. అనంతరం రజక ఆత్మగౌరవ సభకు సంబంధించిన పోస్టర్‌ను సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సామంతకుర్తి చిరంజీవి, మమ్మిడివరపు రాంబాబు, మాచవరపు కాశీ, ఎస్.కళ్యాణ్, కె.మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.


స్పందనకు ఏడు అర్జీలు

రామచంద్రపురం : ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ఏడు అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు. వీటిని ఆయా శాఖలకు పరిష్కారం నిమిత్తం పంపించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ సుధా సాగర్, అధికారులు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో ఆటలు

ప్రజాశక్తి - పి.గన్నవరం

జగన్ పాలనలో గుంతల రహదారులపై ప్రయాణం చేయాలంటే ప్రజలు ప్రాణాలు అరచేత పెట్టుకొని ప్రయాణిస్తున్నారని నియోజకవర్గ టు మెన్ కన్వీనర్ నామన రాంబాబు, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం ముంగండ ప్రధాన రహదారిపై గుంతల ఆంధ్ర ప్రదేశ్ కి దారేదీ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గంటి హరీష్‌మాథూర్ మాట్లాడారు. నాలుగున్నర ఏళ్లుగా రోడ్లు ఆధునికీకరణకు నోచుకోలేదన్నారు. శిథిలమై ప్రమాదకరంగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జి.విజయలక్ష్మి, డివివి.సత్యనారాయణ, డి.శ్రీనురాజు, గూడాల ఫణి, జాలెం సుబ్బారావు, పబ్బినీడి రాంబాబు, జివి.రాఘవులు, కె.ఈశ్వరరావు, మందపాటి కిరణ్, అనితా, వాసంశెట్టి కుమార్ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న టిడిపి, జనసేన నాయకులు

ప్రజల అవసరాలు తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. సోమవారం కపిలేశ్వరపురంలో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గ్రామంలో పర్యటించి పార్టీ నాయకులతో ఇంటింటా తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, జడ్‌పిటిసి సభ్యులు పి.వీరవెంకట సూర్యనారాయణ, పి.కృష్ణమూర్తి, శీలం గోవిందు, పి.మధు, మహిళా అధ్యక్షురాలు వైవి శ్రీదేవి, ఎంపిటిసి సభ్యులు గొల్లపల్లి సోనియా తదితరులు పాల్గొన్నారు.

'హామీలు అమలు చేసిన జగన్'

ప్రజాశక్తి - మండపేట

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిన నాయకుడు జగన్ అని మున్సిపల్ చైర్మన్ పతివాడ నూకదుర్గారాణి అన్నారు. సోమవారం 12వ సచివాలయంలో ఆయా వార్డు కౌన్సిలర్లు ముక్కా మేరీ స్వరూపారాణి, అమలదాసు లక్ష్మి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా దుర్గారాణి, టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి కన్వీనర్ యరమాటి వెంకన్నబాబు, మున్సిపల్ మేనేజర్ టి.కనకరాజు, సచివాలయ కన్వీనర్లు గెద్దాడ అన్నవరం, సోమని శ్రీనివాసు, మీసాల కొండబాబు, సోషల్ మీడియా కన్వీనర్ కోళ్ల శ్రీను, వైసిపి నాయకులు పి.మాణిక్యం పాల్గొన్నారు.

కెనాల్ రోడ్డు బాగు చేయాలి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

నరక ప్రాయంగా ప్రయాణం మారిన కాకినాడ-సామర్లకోట కెనాల్ రోడ్డు బాగు చేయాలని కలెక్టర్ స్పందనలో కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఆలిండియా మాదిగ డెవలప్‌మెంట్ సమాఖ్య జాతీయ అధ్యక్షుడు కాపవరపు కుమార్ వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ కాకినాడ నుంచి సామర్లకోట మీదుగా వెళ్లే రోడ్డు పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉందని జిల్లా రాజధానికి రావాల్సిన ప్రధాన రహదారులు ఇలా ఉంటే సామాన్యులు తరచూ రావాల్సిన పరిస్థితిలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నట్టు చెప్పారు. ఈ రోడ్డు విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆదిత్యలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యాన కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రిలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కాకినాడకు చెందిన సంకురాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సంకురాత్రి చంద్రశేఖర్ జన్మదినం సందర్భంగా ఈ శిబిరాన్ని నిర్వహించినట్టు కిరణ్ కంటి ఆసుపత్రి మేనేజర్ పి.సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డోలా సంజయ్ మాట్లాడుతూ కళాశాలకు చెందిన 30 మంది విద్యార్థులు రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమన్నారు. కళాశాల డీన్ డాక్టర్ అంగజాల రామకృష్ణ, చిట్టూరి రామ్‌ప్రసాద్, ఎం.పాపారావు పాల్గొన్నారు.